విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 15 అక్టోబర్ 2024 8 పేజీలు

లాటరీ తీశారు..

మద్యం షాపులు కేటాయింపు

- 16 నుంచి షాపుల నిర్వహణ
- వర్షంలోనూ ఆగని ప్రక్రియ
- వేలాదిగా తరలివచ్చిన దరఖాస్తుదారులు

ప్రకాశం జిల్లాలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ ముగిసింది. జిల్లాలోని 171 మద్యం షాపుల కోసం 3466 దరఖాస్తులు రావడంతో అధికారులు సోమవారం లాటరీ విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు కౌంటర్ల ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. కలెక్టర్ నేతృత్వంలోని కౌంటర్-1 లో ఒంగోలు, చీమకుర్తి, శింగరాయకొండ, పొదిలి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని 80 షాపులకు, జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో కౌంటర్ -2లో దర్శి, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, కంభం, యర్రగొండపాలెం స్టేషన్ల పరిధిలోని 91 షాపులకు లాటరీ నిర్వహించారు.

-విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు

2 లో

పారదర్శకంగానే..

- మద్యం షాపులు కేటాయించాం
- బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి
- ముగిసిన మద్యం టెండర్ పక్రియ

పారదర్శకతతో మద్యం నూతన విధానం ద్వారా మద్యం షాపులు కేటాయింపులు చేపట్టామని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లా మద్యం షాపుల టెండర్ ప్రక్రియ సోమవారం ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. అత్యధికంగా టెండర్లు రావడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు. బాపట్ల జిల్లాలో 117 షాపులకు 2,149 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. అనంతరం ఒక్కొక్క దుకాణానికి అత్యంత పారదర్శకంగా లాటరీ నిర్వహించారు. లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించారు.

- విశాలాంధ్ర, బాపట్ల :

2 లో

వరదనీరు సక్రమంగా వెళ్లాలి 3 లో..

మద్యం షాపులను దక్కించుకున్న స్థానికేతరులు 3 లో..

అభివృద్ధి సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కృషి 4 లో..

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు మహర్దశ 8 లో..

పొంచివున్న ముప్పు

- జలమయమవుతున్న లోతట్టు ప్రాంతాలు
- తీరం వద్ద ప్రమాద హెచ్చరికలు
- పునరావాస కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, జేసీ
- కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాల్లో కంట్రోల్‌రూం ఏర్పాట్లు
- నేడు పాఠశాలలు, కళాశాలలకు సెలవు

ఆగ్నేయ బంగాళాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ప్రకాశం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కాగా, పంట పొలాలు నీట మునిగాయి. సముద్రతీర ప్రాంతాల్లో 1వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి టోల్‌ఫ్రీ నెంబర్లను ప్రకటించారు. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని, వెళ్లిన వారినందరికి సమాచారం ఇచ్చి సురక్షితంగా బయటకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, హెల్త్, ఆర్అండ్‌బి, వ్యవసాయశాఖ అధికారులు గ్రామ , మండల స్థాయి నుంచి పనిచేయాలని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

2లో

- విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు :

కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్

విశాలాంధ్ర - బాపట్ల :

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం భారీ వర్షాల హెచ్చరికలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో బాపట్ల జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్లో సోమవారం ఆయన సమావేశమయ్యారు. మండల స్థాయి అధికారులతోనూ వీక్షణ సమావేశం ద్వారా మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్డీవో కార్యాలయాల్లోనూ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 18వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలతో మత్స్యకారులను సముద్రంలోకి వేటకు వెళ్ళనివ్వరాదని చెప్పారు. వేట కొరకు సముద్రంలోకి వెళ్లిన వారు తక్షణమే వెనుకకు వచ్చేలా మత్స్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సాగర్ మిత్రులకు తక్షణమే సమాచారం పంపాలన్నారు. సముద్రంలో మునగడానికి వచ్చే పర్యాటకులను తాత్కాలికంగా నిలిపివేయాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను చీరాల, బాపట్లలో ఉంచాలని డిఆర్ఓ ను ఆదేశించారు. 19వ తేదీ వరకు అధికారులు, ఉద్యోగాలు ఎవరూ సెలవులు పెట్టరాదని, ఇప్పటికే సెలవుల్లో ఉంటే వారి సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతంలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలతో పునరావాస కేంద్రాలను ఎంపిక చేసుకోవాలన్నారు. అల్ప పీడనంతో ఎదురయ్యే విపత్తును ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని చెరువులు, కాల్వల గట్లు బలహీనంగా ఉండి గండ్లు పడే ప్రాంతాలను జల వనరులశాఖ అధికారులు గుర్తించాలన్నారు. సమస్య పరిష్కారానికి తాత్కాలికంగా లేదా శాశ్వత మరమ్మత్తు పనులపై అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలన్నారు.

పొంచివున్న ముప్పు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కాగా, పంట పొలాలు నీట మునిగాయి. సముద్రతీర ప్రాంతాల్లో 1వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే కొత్తపట్నం, నాగులుప్పలపాడు, టంగుటూరు, ఒంగోలు రూరల్, సింగరాయకొండ తదితర మండలాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంత వాసులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. టంగుటూరులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ అన్సారియా పరిశీలించగా నాగులుప్పలపాడు మండలాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను జేసీ పరిశీలించారు. మరోపక్కఒంగోలు నగరంలో మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారంను ఒంగోలు నగర కమిషనర్ దగ్గరుండి పూడికతీత తీపిస్తున్నారు. మరో మూడు రోజుల పాటు జిల్లాకు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపడుతుంది. ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ క్రమంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నీట మునిగిన పంట పొలాలపై దృష్టి పెట్టి పంట నష్టం అంచనా వేయాలన్నారు. నేడు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో పాఠశాలలు, కాలేజీలు కలెక్టర్ సెలవులను ప్రకటించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గుర్తించి వారికి ప్రత్యేక బద్రత కల్పించాలన్నారు. విద్యుత్‌కు అంతరాయం కలుగకుండా సంబంధిత అధికారులకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఒంగోలుతో పాటు అన్ని మండలాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా కొత్తపట్నం, నాగులుప్పలపాడు, టంగుటూరు, కొండేపి, ఒంగోలు మండలాల్లో భారీ వర్షపాతం నమోదైంది.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని విద్యాసంస్థలకు మంగళవారం కూడా సెలవు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. అత్యవసరమైతే తప్ప రాబోయే నాలుగు రోజులపాటు ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు.

గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక దృష్టి

మరో వారం రోజుల్లో ప్రసవించే అవకాశం ఉన్న మహిళలను ఆసుపత్రులలో చేర్పించాలని వైద్యాధికారులకు కలెక్టర్ చెప్పారు. చిన్నారులు, వికలాంగులు, వృద్ధులు, బాలింతలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలను తక్షణమే తుఫాను షెల్టర్ల కేంద్రాలకు, పునరావాస శిబిరాలకు తరలించాలని స్పష్టం చేశారు.

మంగళవారం విద్యాసంస్థలకు సెలవు :-

భారీ వర్షాల దృష్ట్యా మంగళవారం కూడా జిల్లాలోని అన్ని అంగనవాడీలు, పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.

పంట నష్టం నివారించాలి :-

భారీ వర్షాల వలన పంటలు నీట మునగకుండా చూడాలని, ఈ విషయంలో రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా చూడాలని, వారి పడవలను కూడా తీరంలో లంగరు వేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

వివిధ స్థాయిలలో కంట్రోల్ రూములు

ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 1077 టోల్ ఫ్రీ నెంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని ఆయా అధికారులను ఆదేశించారు.

నాగయ్య మృతి సీపీఐకి తీరని లోటు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఎన్ఎస్‌పి లస్కర్‌గా పనిచేస్తూ పదవి విరమణ పొందారు. మేదరమెట్ల నాగయ్య(67) మృతి సిపిఐ పార్టీకి, ఏఐటియుసికి తీరని లోటని సిపిఐ జిల్లా నాయకులు బి వీరాంజనేయులు అన్నారు. ముండ్లమూరు గ్రామానికి చెందిన మేదరమెట్ల నాగయ్య దర్శిలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో లస్కర్‌గా పనిచేస్తూ, భారత కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలక సభ్యుడిగా పని చేస్తూ ఏఐటీయూసీలో అనేక హోదాలలో పదవులు మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆది వారం రాత్రి ముండ్లమూరులోని తన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమనీఅన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు మాట్లాడుతూ తమతో పాటు తోటి ఉద్యోగులకు దిక్సూచిగా పనిచేసే విధి నిర్వహణలో రైతులు, శ్రామికుల మన్ననలు పొందడం జరిగిందన్నారు. ఏఐటీయూసీ దర్శి నియోజకవర్గ అధ్యక్షుడిగా, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా, ఎన్ఎస్పి శాఖ కార్యదర్శిగా, పదవుల్లో పనిచేశారన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఏఐటీయూసీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి కోటేశ్వరరావు, ఏఐవైఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, మాజీ సైనికుడు నంబూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నాదెండ్ల రంగయ్యను పరామర్శించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : యర్రంరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ నాదెండ్ల రంగయ్యను కనిగిరి ఏఎంసీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్ సోమవారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన నాదెండ్ల రంగయ్య మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని కార్పొరేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకొని స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు, దారపనేని కృష్ణ, మిరియం సుబ్బారాయుడు పరామర్శించిన వారిలో ఉన్నారు.

లాటరీ తీశారు..

- 16 నుంచి మద్యం షాపుల నిర్వహణ
- వర్షంలోనూ ఆగని ప్రక్రియ
- వేలాదిగా తరలివచ్చిన దరఖాస్తు దారులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ ముగిసింది. జిల్లాలోని 171 మద్యం షాపుల కోసం 3466 దరఖాస్తులు రావడంతో అధికారులు సోమవారం లాటరీ విధానంలో లబ్దిదారులను ఎంపిక చేశారు. ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు కౌంటర్ల ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. కలెక్టర్ నేతృత్వంలోని కౌంటర్-1 లో ఒంగోలు, చీమకుర్తి, శింగరాయకొండ, పొదిలి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని 80 షాపులకు, జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో కౌంటర్ -2లో దర్శి, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, కంభం, యర్రగొండపాలెం స్టేషన్ల పరిధిలోని 91 షాపులకు లాటరీ నిర్వహించారు. జోరున వర్షం కురుస్తున్నప్పటికీ ఈ ప్రక్రియకు, వచ్చిన దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందీ కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటలకు మొదటి డ్రా తీయడంతో ప్రారంభ మైన ఈ లాటరీ ప్రక్రియ మధ్యాహ్నం 1.45 గంటలకు ముగిసింది. మొత్తం లాటరీ ప్రక్రియను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా వీడియో తీసి ఎల్.ఈ.డి. స్క్రీన్ల ద్వారా ప్రదర్శించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. షాపుల వివరాలు, దరఖాస్తుదారుల పేర్లు, లాటరీలో ఎంపిక అయిన వారి పేర్లను మైకుల ద్వారా అధికారులు అప్పటికప్పుడే ప్రకటించి ఈ మొత్తం ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేశారు. ఒక్కో షాపుకోసం మూడు లాటరీలను తీశారు. మొదటి లాటరీలో విజేతను ఎంపిక చేశారు. అదేవిధంగా మరో ఇద్దరు రిజర్వ్ అభ్యర్థులను కూడా ఎంపిక చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్.పి. ఏఆర్.దామోదర్ అధ్వర్యంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. లాటరీలో ఎంపికైన 171 మందిలో 15 మంది మహిళలు ఉన్నట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మోహియుద్దీన్ చెప్పారు. ఎంపికైన వారు లైసెన్స్ రుసుములో ఆరో వంతు చెల్లించిన అనంతరం వారికి మంగళవారం ప్రొవిజనల్ లైసెన్సు అందజేస్తామని అన్నారు. వీరు బుధవారం నుంచి షాపులను ప్రారంభించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

పారదర్శకంగానే..

- మద్యం దుకాణాల కేటాయించాం
- బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి
- ముగిసిన మద్యం టెండర్ పక్రియ

విశాలాంధ్ర - బాపట్ల : మద్యం నూతన విధానం ద్వారా మద్యం దుకాణాల కేటాయింపులు పారదర్శకతతో చేపట్టామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. మద్యం దుకాణాల టెండర్ ప్రక్రియ సోమవారం స్థానిక ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. మద్యం దుకాణాలకు అత్యధికంగా టెండర్లు రావడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఒక కౌంటర్ వద్ద జిల్లా కలెక్టర్ వెంకట మురళి హాజరు కాగా అధికారులు టెండర్ బాక్స్‌లను తెరిచారు. మరొక కౌంటర్ వద్ద జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ హాజరు కాగా ఎక్సైజ్ అధికారులు టెండర్ బాక్స్‌లను తెరిచారు. బాపట్ల జిల్లాలో 117 దుకాణాలకు 2,149 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. అనంతరం ఒక్కొక్క దుకాణానికి అత్యంత పారదర్శకంగా లాటరీ నిర్వహించారు. లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అందరికీ ఆమోదయోగ్యంగా, ప్రజల శ్రేయస్సును కోరుతూ మద్యం దుకాణాల కేటాయింపులలో అందరికీ సమాన అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన మద్యం అందించడానికే నూతన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఏ వ్యక్తి అయినా, ఎన్ని దరఖాస్తులు అయినా.. ఎక్కడి నుంచి అయినా టెండర్ వేసే అవకాశం కల్పించామన్నారు. ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ప్రజా శ్రేయస్సు కొరకు మద్యం నూతన విధానాన్ని అమలు చేసిందన్నారు. అధికారులు, మద్యం వ్యాపారులు, మద్యం వ్యాపారంపై ఆసక్తి ఉన్నవారు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకమన్నారు. దరఖాస్తుదారులంతా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలో సహకరించారన్నారు. అధికారులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. చట్టబద్ధంగా నిర్వహించే కార్యక్రమంలో అధికారులు, వ్యాపారుల సహకారం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మద్యం నూతన విధానాన్ని పక్కాగా అమలయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ గంటా దేవదత్తు, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు, ఆర్ డి ఓ పి గ్లోరియా పాల్గొన్నారు.

జోరు వాన

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు మండలంలో సోమవారం ఎడతెరిపి లేని వర్షంకురిసింది. సోమవారం ఉదయం 8.30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు 32.4 మి.మీల వర్షపాతం నమోదు అయి నది. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ, ప్రవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అయితే తూర్పు గంగవరంలో కొందరు ప్రవేట్ పాఠశా లలు తెరవారన్న వార్తతో ఎంఈఓ జి సుబ్బయ్య వారికి హెచ్చరికలు జారీ చేసారు. ఎడతెరపి లేని వర్షంతో సాధారణ ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేసారు. వర్షంలోను సైతం పల్లె పండుగ కార్యక్రమం రెండు గ్రామాలలో నిర్వహించారు.

పామూరు పంచాయతీ కార్యదర్శిగా జీవీ అరవింద

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు మేజర్ పంచాయితీ కార్యదర్శిగా జీ.వి.అరవింద సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె కనిగిరి మండలం చల్లగిరిగల పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ బదిలీ పై ఇక్కడి కి వచ్చారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు, పారిశుధ్యం పై దృష్టి సారిస్తానన్నారు. జూనియర్ అసిస్టెంట్ రత్న కుమార్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఆమె ను శాలువాతో పూలమాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-కురిచేడు : రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు భాగంగా కురిచేడు మండలంలో పలు గ్రామాలలో దర్శి నియోజకవర్గం ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ కడియాల లలిత్ సాగర్ సోమవారం పనులకు శ్రీకారం చుట్టి శంకుస్థాపనలు చేశారు. ముందుగా పడమట వీరాయిపాలెం గ్రామంలో శంకుస్థాపన చేసి అక్కడ నుండి కురిచేడులో షేక్ సుభాని కుమారుని వివాహం సందర్భంగా వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కురిచేడులో ఆవుల మంద గ్రామపంచాయతీలో కొత్తూరు గ్రామములో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేశారు. పడమటి నాయుడుపాలెం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. దర్శి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నారప శెట్టి పాపారావు మండల టిడిపి అధ్యక్షులు నెమలియ్య గొట్టిపాటి వెంకటేశ్వర్లు మొగల్ మస్తాన్వలి పావులు రికార్డు లింగయ్య గంధం గురునాథం గొట్టిపాటి రామయ్య పాల్గొన్నారు.

వరదనీరు సక్రమంగా వెళ్లాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ సోమవారం వర్షం వల్ల రోడ్లపై నీరు నిలిచిన పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా, ట్రంక్ రోడ్ లోని రిమ్స్, డీ మార్ట్ ఎదురుగ మెయిన్ రోడ్ పై వర్షపు నీరు ఉండటం అలానే అక్కడి కాలువలో సరిగా నీటిపారుదల లేకపోవటం వలన గమనించి, నవోదయ స్కూల్ వెళ్లే దారిలో ఉన్న పురాతన కల్వర్టుని జెసీబీ సహాయంతో తీసివేపించి నీరు కాలువల ద్వారా వెళ్లేలా చర్యలు తీసుకొన్నారు. జిల్లా కలెక్టర్ ముందస్తు ఆదేశాల మేరకు వర్షాలు రాకముందే ఎక్కడ ఐతే నీటిపారుదల ఇబ్బంది ఉంది నీరు రోడ్ మీద వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాన్ని గమనించి, వాటిని సరిచేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నందుకు సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు. అలానే సంఘమిత్ర హాస్పిటల్ ఎదురుగా ఉన్న కాలువను పరిశీలించి, కాలువ మీద ఉన్న ఆక్రమణలను వెంటనే తీసివేసి కాలువలో నీరు వేగంగా పారేలాగా చర్యలు తీసుకొన్నారు. తరువాత కమీషనర్ భగ్యనగర్ 1 2 3 4 లో పర్యటించి అక్కడ రోడ్ పైన వర్షపు నీరు ఎందుకు నిలిచి ఉన్నాయో శానిటేషన్ సిబ్బందిని అడిగి తెలుసుకొని, అవి త్వరగా పోయే విధముగా వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఆదేశాలు ఇచ్చారు. హౌసింగ్ బోర్డు కాలనీ రెడ్డి హాస్టల్ వెనుకన వర్షపు నీరు పోవుటకు శానిటేషన్ సిబ్బంది మరియు ఇంజనీరింగ్ సిబ్బంది తీసుకొంటున్న చర్యలను పరిశీలించారు. తరువాతా కమిషనర్ గుర్రం జాషువా కాలనీలో గల ప్రధాన కాలువ కి ప్లాస్టిక్ మరియు చెత్త అడ్డుపడి మురుగు నీరు వర్షపు నీటితో కలిసి రోడ్ మీదకి వచ్చిన ప్రాంతంలో మేయర్‌తో పర్యటించి అక్కడ వెంటనే జెసీబీ సహాయంతో అడ్డుపడిన చెత్తని వేరు చేయాలి అని సానిటరీ విభాగం వారికి ఆదేశాలు ఇచ్చారు. అలానే కాలువ మీద కల్వర్ట్ కోసం టెండర్లు వేసాము అని అక్కడికి ప్రజలకు తెలిపారు. అలానే 9వ డివిజన్‌లో గల ఇందిరమ్మ కాలనీ 5వ లైన్ లో ని ప్రజలకి వర్షం వాళ్ళ ఉన్న మురుగు నీటి ఇబ్బంది పోయేలా చర్యలు చేపడుతాము అని తెలిపారు. అలానే కొప్పోలు మెయిన్ రోడ్‌లో ప్రధాన కాలువ కోసం వెంటనే అంచనాలను తయారుచేసి అనుమతి తీసుకొని టెండర్లను పిలవాల్సిందిగా ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఎవరికైన ఈ వానల వల్ల ఇబ్బంది ఉన్నట్లయితే నగర పాలక సంస్థ హెల్ప్ లైన్ నంబర్లు 1800 425 2858 మరియు 08592 232858 అను నంబర్లకి ఫోన్ చేసి సమస్యను తెలిపిన యెడల వెంటనే ఆ సమస్యను పరిష్కరించేలా చర్యలు అందించగలము అని నగర ప్రజలకి సూచించారు. ఈ పర్యటనలో కమీషనర్‌తో పాటు, నగర పాలక సంస్థ మేయర్, 10వ డివిజన్ కార్పొరేటర్, 9వ డివిజన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, సానిటరీ సూపర్వైజర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం షాపులను దక్కించుకున్న స్థానికేతరులు

విశాలాంధ్ర-కొండపి : ఒంగోలు అంబేద్కర్ భవనంలో జిల్లా కలెక్టర్ తామీమ్ అన్సారియా సోమవారం నిర్వహించిన బ్రాందీ షాపుల వేలంపాటలో కొండపిలోని మద్యం షాపుల నిర్వహణను స్థానికేతరులు దక్కించు కున్నారు. కొండపి మండలానికి 57 ,58 , 59 మూడు మద్యం షాపులను ప్రభుత్వం కేటాయించింది. మద్యం షాపులను దక్కించుకోవడానికి పలువురు పోటీపడి సిండికేట్లుగా వ్యవహరిస్తూ డీడీలు తీశారు. ఒక్కొక్క డిడి రెండు లక్షల రూపాయలతో తీశారు. లాటరీలో పాట దక్కుకుంటే 2 లక్షల రూపాయలు వెనక్కి ఎవ్వరిని తెలిసినా పోటీకి తగ్గలేదు. కొండపి మండలం నుండి వందకు పైగా డీడీలు తీసి రెండు కోట్ల రూపాయల దాకా చెల్లించారు. మద్యం షాపులు దక్కించుకోవడానికి డీడీలు తీసిన వారిలో కొందరు చిరు వ్యాపారుల సైతం ఉన్నారంటే కొండపిలో మద్యం వ్యాపారం మీద ఏ విధంగా ఆదాయం వస్తుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. జిల్లాలోనే కొండపి లోని మద్యం షాపులకు ఒక క్రేజ్ ఉంది. దీంతో ఇతర ప్రాంతాల నుంచి సైతం మద్యం షాపులను దక్కించుకోవడానికి కొంతమంది సిండికేట్ గా వ్యవహరించి పోటీపడ్డారు. ఎట్టకేలకు కొండపి గ్రామానికి చెందిన ఒక టిడిపి నాయకుడు ఒక షాపు దక్కించుకోగా ఇతర ప్రాంతాల నుంచి కొంతమంది మిగతా రెండు షాపులను దక్కించుకున్నారు.

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : తుఫాన్ ప్రభావంతో మండలంలో కురుస్తున్న వర్షాల పట్ల వాహనదారులు, ప్రజలు, వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా ఆదేశాల మేరకు అధికారులకు వాగులు వద్ద విధులు కేటాయించారు. అద్దంకి దర్శి ప్రధాన రహదారిలో వేంపాడు, ముండ్లమూరు గ్రామాల మధ్య గల చిలకలేరు వాగు పొంగి ప్రవహించే ప్రమాదం ఉన్నందున ఆ ప్రాంతం వద్ద వాహన రాకపోకలు సాగించే వాహనదారులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు ఈనెల 17వ తేదీ వరకు విధులు కేటా యించడం జరిగిందన్నారు. అందులో భాగంగా 15వ తేదీ ల్యాండ్ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఏ ప్రవంతి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-రాచర్ల : రాచర్ల తహశీల్దార్ గా లోకసాని వెంకటేశ్వర్లు సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో వెంకటేశ్వర్లు అర్ధవీడు డిప్యూటీ తహశీల్దార్ విధులు నిర్వహించారు. బదిలీపై వెంకటేశ్వర్లు రాచర్లకు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ వెంకటేశ్వర్లకు కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా పరిచయం చేసుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

'ఈ - పంట' నమోదు జాబితా తనిఖీ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని గలిజేరుగుళ్ళ, కోనపల్లి రైతు సేవా కేంద్రాలలో ఖరీఫ్ 2024 ఈ - పంట నమోదు చేసిన రైతుల జాబితాను సామూహిక తనిఖీ కొరకు రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించి గ్రామ సభలు నిర్వహించారు. ఈ పంట నమోదు జాబితా సామూహిక తనిఖీని మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ సోమవారం పరి శీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ-పంట నమోదులో ఏమైనా పొరపాట్లు ఉన్నట్లయితే 16వ తేదీ లోపు రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిసి, రాత పూర్వకంగా అర్జీ ఇచ్చి సరిచేసుకోవాలని తెలిపారు. గ్రామ సభలో వీఏఏ పఠాన్ సుభాని గ్రామ రైతుల వివరాలు చదివి వినిపించటం జరిగినది. అనంతరం గలిజేరుగుళ్ల గ్రామములో కోత దశలో ఉన్నటువంటి సజ్జ పంటను పరిశీలించారు. ప్రస్తుతం తుఫాన్ కారణంగా సజ్జ పంట దెబ్బతినకుండా సజ్జ పంటలో జడలు కట్టడం ద్వారా నష్టాన్ని నివారించవచ్చని రైతులకు సూచించారు. నీరు నిలువ ఉండకుండా పొలాల నుండి నీటిని బయటకి వెళ్లేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఆగని వర్షాలు పొంగుతున్న వాగులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : తుఫాన్ ప్రభావంతో సోమవారం కూడ వర్షాలు ఆగకపోవడంతో మండలంలోని వివిధ వాగులు పొంగి పొర్లి ప్రవహించడంతో రాకపోకలు నిలచి పోయాయి నాగులుప్పలపాడు తిమ్మనపాలెం మధ్యఉన్న నిడమానూరు, కొత్తకోట హనమాపురం వాగులు పొంగి పొర్లి ప్రవహించాయి ఆవాగులను మండల అధికారులను వరద ఉధృతిని పరిశీలించారు అదేవిధంగా ఉప్పుగుండూరు నాగన్నవాగు మాచవరం ఉప్పుగుండూరు మధ్య ఉన్న వాగులు పొంగి ప్రవహించాయి లోతట్టు ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు మండలకేంద్రమైన నాగులుప్పలపాడు లో ఇంకొల్లు రోడ్డులో ఉన్న ఎస్ టి కాలనీ వాసులను స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్ కు తరలించారు ఆప్రాంతాన్ని జిల్లా జాయింట్ కలెక్టరు ఆర్ గోపాలకృష్ణ సోమవారం సందర్శించారు వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నివసతులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు ఆయన వెంట తహశీల్దార్ కె ప్రవీణ్, ఎంపిడిఓ వై మహాలక్ష్మి విఆర్ఓలు వివిధశాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

BAPATLA ENGINEERING COLLEGE
BAPATLA-522102, BAPATLA DISTRICT, A.P.
APPGCET-2024 SPOT ADMISSIONS
APPGCET Spot Admissions will be held on 17.10.2024. Eligible candidates who have not taken admission so far in any institution can approach the Principal with all original certificates and prescribed fee. The spot admissions will be made as per the guidelines of the Convener.
BAPATLA, Date : 14-10-2024 Sd/- SECRETARY, BAPATLA EDUCATION SOCIETY.

శ్రీ కోదండరామస్వామి దేవస్థానము
చింతగుంటపాలెం గ్రామం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా.
e-Procurement Tender
Rc.No.COE/734/2021. **Dt. 14-10-2024**
దేవాలయము నందు ఫ్లోరింగ్ మరమ్మత్తులు, ప్రహరీగోడ పెంచుట పనుల కొరకు ఈ-ప్రొక్యూర్మెంట్ ద్వారా **తేది. 15.10.2024 నుండి 29.10.2024** సాయంత్రం గం.4-00 వరకు టెండరు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
President/Secretary

బూచేపల్లికి స్వాగతం పలికిన 'దద్దాల'

విశాలాంధ్ర-పామూరు : కోవిలంపాడులో గోనువారి వివాహ వేడుకలలో పాల్గొనడానికి కనిగిరి నియోజకవర్గంకు విచ్చేసిన దర్శి శాసనసభ్యులు మరియు వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి పామూరు 565 జాతీయ రహదారిపై వైసీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదివారం రాత్రి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి,పట్టణ అధ్యక్షులు షైక్ చాంద్ బాషా, బూతు కమిటీ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి,రంగారెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, ఆదినారాయణ రెడ్డి, ప్రకాష్ రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, గంజి రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం విరాళం అందించిన ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం యర్రగొండపాలెం నియోజకవర్గం తరపున రూ. 30,85,000 చెక్కును అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు విరాళంగా అందించారు. భారీ విరాళం అందించి వరద బాధితుల పక్షాన అండగా ఉన్నందుకు చంద్రబాబు టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు గారికి విరాళాలు అందించిన వారికి అభినందించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

దర్శిలో స్థానికులకే దక్కిన లిక్కర్ షాపులు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో అయిదు మండలాల్లో 23మద్యం దుకాలకు ప్రభుత్వం టెండర్లు పిలిచారు. సోమవారం ఒంగోలు అంబేద్కర్ భవనంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా నిర్వహించిన బ్రాందీ షాపుల వేలంపాటలో దర్శి నియోజకవర్గం మద్యం షాపుల నిర్వహణను ఒకటి మినహాస్తే స్థానికులు దక్కించుకున్నారు. దర్శి పట్టణంలో 81,82 షాప్ లు ఒక్కొక్క షాపుకి 21టెండర్లు రాగ మిగతా షాపులకు 10చొప్పున మద్యం షాపులకు దాఖలు అయినట్లు తెలిపారు. మద్యం షాపులను దక్కించుకోవడానికి పలువురు పోటీపడి సిండికేట్లుగా వ్యవహరిస్తూ డీడీలు తీశారు. ఒక్కొక్క డిడి రెండు లక్షల రూపాయలతో తీశారు. లాటరీలో పాట దక్కుకుంటే 2 లక్షల రూపాయలు వెనక్కి రావని తెలిసినా పోటీకి తగ్గలేదు. మద్యం షాపులు దక్కించుకోవడానికి డీడీలు తీసిన వారిలో గతంలో లిక్కర్ వ్యాపారంలో అనుభవం ఉన్నవారు అంత ఆసక్తి చూపలేదు. చిరు వ్యాపారులు, ఫైనాన్స్ వ్యాపారులు ఆసక్తిగా వేలంలో పాల్గొన్నారు. జిల్లాలోనే దర్శిలో లిక్కర్ సిండికేట్‌కు మంచి పట్టు ఉంది దీంతో ఇతర ప్రాంతాల నుంచి సైతం మద్యం షాపులను దక్కించుకోవడానికి కొంతమంది సిండికేట్ గా వ్యవహరించి పోటీపడ్డారు. టెండర్‌లో షాప్ దక్కించు కున్న లిక్కర్ నూతన వ్యాపారులు షాప్ లు నెలకొల్పడంలో నిమగ్నమై ఉన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఎక్సైజ్ శాఖ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు. ఏ ప్రాంతంలో ఏ నెంబర్ షాపును ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించాల్సి ఉంది. గతంలో దర్శి పట్టణంలో ఐదు షాపులు ఉండేవి ప్రస్తుతం జరిగిన టెండర్లు సర్వీపట్నంలోని తొమ్మిది షాపులను ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. దీంతోపాటు కల్లుగీత కార్మికులకు మరో షాపు రానుంది ఇటీవల బార్ అండ్ రెస్టారెంట్లకు అనుమతులు నిలిపివేయడంతో తిరిగి వేలం నిర్మించినారు. మొత్తం 11 లిక్కర్ షాపులను దర్శి పట్టణంలో నిర్వహించినట్లు ఎక్సైజ్ శాఖ అధికారి తెలిపారు. షాపులు దక్కించుకున్నవారు ఆనంద ఉత్సవాలతో దర్శికి చేరుకోగా రెండు లక్షల డిడి కట్టి ఒక షాపు కూడా రాకపోవడంతో కొందరు లిక్కర్ వ్యాపారులు నిస్సహాయంగా తిరిగి వచ్చారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కృషి

మంత్రి స్వామి

విశాలాంధ్ర-కొండపి : అభివృద్ధి సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెట్లూరు గ్రామంలో 2.58 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడారు. రాష్ట్రంలో రూ.4500 కోట్లతో 30 వేల పనులు చేపడుతున్నాం అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడ్డ 4 నెలల్లోనే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ఒక రికార్డు అన్నారు. వైసీపీ 5 ఏళ్ల పాలనలో అభివృద్ధి పడకేసింది, మా ప్రభుత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం అన్నారు. అవినీతి చేయడం తప్ప అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియని వ్యక్తి జగన్ అని విమర్శించారు.

దేశాభివృద్ధికి పట్టుకొమ్మలైన పంచాయతీలను జగన్ నిర్వీర్యం చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం అన్నారు. గ్రామంలో 2.5 8 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు సైడు కాలువలు సచివాలయం ప్రహరీ నిర్మాణం తో పాటు సచివాలయ ఆధునీకరణ పనులు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పెట్లూరు గ్రామానికి వచ్చిన మంత్రి స్వామిని గ్రామ సర్పంచ్ ఆరెతోటి ఝాన్సీ రాణి బాబురావు దంపతులు మేళ తాళాలతో ఎదురెళ్లి గ్రామంలోకి ఘన స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధి గురించి పంచాయితీ గురించి సర్పంచి దంపతులు మంత్రి స్వామికి వివరించారు. గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. పెట్లూరు గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరితో పాటు హౌసింగ్ పీడీ పీ శ్రీనివాస ప్రసాద్ డ్వామా పిడి జోసఫ్ కుమార్, డిపిఓ వెంకయ్య నాయుడు, తాసిల్దార్ మురళి, ఎంపీడీవో బి రామాంజనేయులు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18, 19తేదీల్లో పల్లె పండుగ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఈ నెల 18,19 తేదీలలో మండలంలోని 19 పంచాయతీలలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు జరుగుతాయని ఎంపిడివో వి.వసంతరావు నాయక్ తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా సిసి రోడ్లు, డ్రైనేజీలకు 3 కోట్ల నిధులు విడుదలయ్యాయని ఆయన తెలిపారు. అందరు పంచాయతీ అధికారులు మీకు తెలిపిన షెడ్యూల్ ప్రకారం ఉపాధిహామీ ద్వారా మంజూరు అయిన పనుల కవి గ్రౌండింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల పీఆర్ సహాయ ఇంజినీర్,ఇంజినీర్ అసిస్టెంట్లకు సూచనలు ఇచ్చి పనుల గ్రౌండింగ్ చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే, లేదా ఇంచార్జి సూచనల మేరకు శిలాఫలకాలు ఏర్పాటు చేసి పనులు ప్రారంభించాలన్నారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి గ్రౌండింగ్ చేయుటకు ఉపాధిహామీ సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ,ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డును అందరికి కనిపించే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఏపీవో ను ఆదేశించారు.

'గ్యార్మీ' వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రాజుపాలెం గ్రామంలో నిర్వహించిన గార్మీ పండుగ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి స్థానిక నాయకులు పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు గోడి ఓబుల్‌రెడ్డి మండల టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవ రెడ్డి, లకుమారపు శ్రీనివాసులు, షేక్ ఖాజా పీరా, పఠాన్ గౌస్, షేక్ ఖాసీం మియా, పఠాన్ మాబుఖాన్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలవరంలో పల్లె పండుగ ప్రారంభం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం మండలంలోని పోలవరం గ్రామంలో సోమవారం ప్రారంభమైంది. ఎంపీడీవో ఆర్ జనార్ధన్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులఅభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామంలో అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అనంతరం 14 లక్షల రూపాయ లతో రెండు సిసి రోడ్లు కు అధికారుల భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నంబూరు లీలమ్మ, ఎంపీటీసీ టి.గురవమ్మ, పంచాయతీరాజ్ ఏఈ ఎం వెంకటేశ్వర్లు, వెలుగు ఏపీఎం ఎం.హనుమంతరావు, ఉపాధి ఏపీవో కే నాగరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వెలుగు సీసీ ఎం దాసు, ఉపాధి టిఏ నాగార్జున, మాజీ సర్పంచ్ ఎం మల్లికార్జునరావు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం తూర్పు వెంకటాపురం లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఎం పిడిఓ ఎల్ కృష్ణమూర్తి సిసి రోడ్లు, సైడ్ కాలువలకు భూమి పూజ చేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ ఆరేటి శ్రీ లక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈఓ ఆర్డీ ఆర్డి ఏ సుధాకర్ మాట్లాడుతూ దర్శిప్రతి పల్లె లో పండుగ ల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం, సీనియర్ సహాయకులు ఎస్ సత్యనారాయణ ఎంఈఓ రఘురామయ్య ఎంఈఓ 2 బి రమాదేవి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఐసిడిఎస్ సిడిపిఓ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతికి అండగా పల్లె పండుగ

ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ ప్రగతికి అండగా కార్యక్రమాన్ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మండలంలోని కృష్ణంశెట్టిపల్లె గ్రామ పంచాయతీలో ప్రారంభించారు. మొదటగా కె.ఎస్ పల్లె గ్రామ పంచాయతీలోని ఉప్పలపాడు గ్రామంలో రూ.10 లక్షలు, అక్కలరెడ్డి పల్లె గ్రామంలో రూ.10 లక్షలు, కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో రూ. 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గ్రామాలలో అభివృద్ధి చేసే దిశగా నేడు తొలి అడుగు పడిందని, గ్రామాల్లో ప్రజలకు కావలసిన అన్నీ మౌలిక వసతులను కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, గత వైసిపి పాలనలో జరిగిన నష్టాన్ని అధిగమించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుందని, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో స్థానిక సర్పంచ్ దాసరి ఎలిజబెత్ తెలుగుదేశం పార్టీలో చేరగా, వారికి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కంచిపల్లె గ్రామ పంచాయతీలో రూ. 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దాసరి ఎలిజబెత్, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, దప్పిలి శ్రీనివాసరెడ్డి, మండల తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ సుబ్బారెడ్డి, హౌసింగ్ డీ.ఈ ఖదీర్ భాష పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ బీసీ కార్పొరేషన్లు పునరుద్ధరించాలి

- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ ఫండ్స్ విడుదల చేయాలి
- ప్రభుత్వానికి దళిత నేత నీలం డిమాండ్

విశాలాంధ్ర - కొరిశపాడు : ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లను పునరుద్ధరించా లని అలాగే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ నిధులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబా బును దళితనేత నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. సోమవారం మేదరమెట్ల ఒక ప్రైవేట్ కార్యక్ర మానికి హాజరైన దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు విలేకర్లతో మాట్లా డుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చి అధి కారంలోకి వచ్చాక ఎస్సీ ఎస్టీ బీసీల ను చంద్రబాబు ప్రభుత్వం మరచి పోయిందన్నారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతున్న చంద్రబాబు వృద్ధాప్య వితంతు పెన్షన్లు తప్ప ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి ఉప యోగపడే కార్పొరేషన్లను ఏర్పాటు చేయలేదన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పూచికత్తు తో ఎస్సీ ఎస్టీ బీసీ నిరుద్యోగులకు ఇచ్చే ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి ఎన్ఎస్ఈ ఎఫ్‌డిసి పథకాలకు కూడా ప్రారంభించలేదన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ఎస్సీ,ఎస్టీ బీసీ నిరుద్యోగ యువతకు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవసరమయ్యే రుణ పథకాలకు కేంద్రం నుంచి ఆమోదం తెప్పించకపోవడం వెనుక చంద్రబాబు కుట్ర ఉందన్నారు. గత ఐదేళ్ల నుండి ఎస్సీ, ఎస్టీ బీసీలకు బ్యాంకుల ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాలు ఇస్తామన్న చంద్రబాబు హామీ నీటి మూటగానే మారింద న్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ డిఎస్పీలను తొలగించారన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయొద్దని చంద్రబాబు ప్రభుత్వం జిల్లా ఎస్పీ లకు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్టు ఉన్నదన్నారు. కేసులు నమోదైన రిలీఫ్ చెల్లించటం లేదన్నారు. రాష్ట్రంలో సుమారు 50 కోట్ల రూపాయలు ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్ ఎస్సీ ఎస్టీ బాధితులకు ఇవ్వవలసి ఉందన్నారు. తాము ఇటీవల సాంఘిక సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రెటరీ కన్నబాబు మరియు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమారులను కలిసి ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశామన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లడ్డు లడ్డు తయారీ నెయ్యిలో కల్తీ జరిగిందని గుడి బయట మెట్లు శుభ్రం చేస్తూ సనాతన స్టార్ గా మారిపోయా డన్నారు. లడ్డు తయారీ కల్తీ నెయ్యి పై చంద్రబాబు పవన్ కళ్యాణ్ లకు ఉన్న ప్రేమ ఓట్లు వేసి గెలిపించిన ఎస్సీ ఎస్టీ బీసీ పథకాల పునరుద్ధరణ నిధుల విడుదలపై చూపించాలని దళితనేత నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు ధారా అంజయ్య, కాకుమాను రవి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధే ధ్యేయంగా పల్లె పండుగ

విశాలాంధ్ర-పర్చూరు: గ్రామాలభివృద్ధే ధ్యేయంగా పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ తెలిపారు. మండలంలోని దేవరపల్లి, తిమ్మరాజుపాలెం, చెన్నుభోట్లవారిపాలెం, అన్నం భోట్లవారిపాలెంలో పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి . ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో తిమ్మరాజుపాలెంలోని బీసీ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు కేటాయించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ కొసనా సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు, కార్యదర్శులు, విఆర్ఓలు, టీడీపీ నాయకులు ఉన్నారు.

మద్యం దుకాణాలు కేటాయింపు

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు సర్కిల్ పరిధిలోని పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు, మార్టూరు మండలంలోని 15 షాపులకు 449 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. పర్చూరులోని నాలుగు మద్యం దుకాణాలకు 78 దరఖాస్తులు అందించారు ఆశావాహులు. అయితే సోమవారం జరిగిన మద్యం దుకాణాలకు నిర్వహించిన డ్రాలో నలుగురు దక్కించుకున్నారు. వారిలో 103వ షాపును రంగిసెట్టి నాగరాజు, 104 లింగిసెట్టి రామాంజనేయులు, 105 దొడ్డా శివనాగేశ్వరరావు, 106 విన్న కోట సతీష్‌లు ఉన్నారు. మంగళవారం అధికారికంగా ధృవీకరణ పత్రాలను ఎక్సైజ్ అధికారులు అందిస్తారని తెలిపారు. 16వ తేది నుండి షాపులు ప్రారంభించకొనవచ్చునని అధికారులు తెలిపారు.

మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు: ఆర్డీవో రామలక్ష్మి

విశాలాంధ్ర - రేపల్లె : తుఫాను హెచ్చరికలు అల్పపీడనం ప్రభావంతో వాయుగుండం ఏర్పడడంతో భారీ వర్షాలు కారణంగా అన్ని శాఖల అధికారులు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసేందుకు వీలుగా కలెక్టర్ ఆదేశాల మేరకు రేపల్లె, వేమూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండల తహసీల్దార్ కార్యాల యాల్లో తుఫాన్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి సోమవారం తెలిపారు. రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు, చుండూరు, అమృతలూరు తహసీల్దార్ కార్యాలయాల్లో ఎప్పటికప్పుడు సమాచారం ప్రజలకు తెలియజేసేందుకు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు ఆర్డిఓ తెలిపారు ఫోన్ నెంబర్లు, మండల కార్యాలయ నోటీసు బోర్డుపై ఏర్పాటు చేయటం జరిగింది. ప్రజలు ఏదైనా తక్షణ సహాయం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

నేడు పోలేరమ్మ ప్రతిష్ఠ మహోత్సవం

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడిలో పోలేరమ్మ అమ్మవారి విమాన శిఖరం పోతురాజు స్వామివార్ల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ నిర్వహణ కమిటీ తెలిపారు. అమ్మవారికి పూజా కార్యక్రమాలు హోమాలు నిర్వహిస్తున్నారని, పరిసర గ్రామ ప్రజలు ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని,అమ్మవారి కృపకు పాత్రులు, కావాలని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. ఉదయం 11 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆనందంలో మద్యం డ్రా విజేతలు



విశాలాంధ్ర - రేపల్లె : బాపట్ల జరిగిన డ్రాలో రేపల్లెలో 12 షాపులకు మద్యం దుకాణాలు దక్కించుకు న్న యజమానుల పేర్లను స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహి బిషన్ సిఐ దివాకర్ ప్రకటించారు. రావెల వేణు గోపాలకృష్ణ, దామెర్ల రవిచంద్ర, అలపర్తి జ్యోతి ప్రకాష్, అలపర్తి రోహిత్ కుమార్, మోర్ల అంజయ్య, మోర్ల అంజయ్య, రెండు షాపులు, పిపిఎస్ శ్రావణ్ కుమార్, సిహెచ్ రాంబాబు, బోరుగడ్డ వెంకట్రావు, బేతపూడి నాగ మనోహర్, అనగాని ఏడుకొండలు, కనపర్తి జీవన్, రేపల్లెలో మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమా నులుగా ప్రభుత్వం నుండి గుర్తింపు పొందినట్లు ఎక్సైజ్ సిఐ దివాకర్ తెలిపారు. రేపల్లె పట్టణ మండల పరిధిలో మొత్తం 12 షాపులకు గాను 137 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి నూతన మద్యం పాలసీ విధానం ప్రకారం మద్యం దుకాణాలు పనిచేస్తాయని సీఐ తెలిపారు.

ఘనంగా పల్లె పండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని వింజనంపాడు, శ్యామల వారి పాలెం గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాల్లో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలోని సిసి రోడ్లకు, గోకుల షెడ్లకు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు నల్లమనేని రంగయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ పంచాయతీ వారోత్స వాలను ప్రతిష్టాత్మక ప్రారంభించిందని, రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం విధ్వంస పాలనలో అభివృద్ధి కి నోచుకోలేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ పల్లెల అభివృద్ధి బాట పడుతున్నాయని, గత ఆగస్టు నెలలో నిర్వహించిన గ్రామసభలలో ఆమోదించిన పనులకు సంబంధించి పనుల ప్రారంభించడం జరిగిందని అన్నారు. వింజ నంపాడు గ్రామంలో 15 లక్షల రూపాయల నిధులతో సిసిరోడ్లు, గోకుల షెడ్లు, శంకుస్థాపన చేయగా,ఆరో ప్లాంట్ ను పునః ప్రారంభించి తాగునీటి సమస్యను పరిష్క రించారు. శ్యామలవారిపాలెంలో పది లక్షల రూపాయలతో సీసీరోడ్లు,గోకుల షెడ్లకు శంకు స్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వజ్జా సుబ్బరామయ్య, ఉప సర్పంచ్ సాదినేని రంగారావు, సాదినేని సుధీర్, ఎంపీడీవో షేక్ మహమ్మద్ అఖిబ్ జావిద్, వజ్జా వీరయ్య,కోడూరి నాగరాజు, తుబాటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలను యజమానులు తొలగించాలి

మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పురపాలక సంఘము లో మురుగు కాలువలపై రోడ్ల మార్జిన్లలో ఇరువైపులా వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్తులు ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు హెచ్చ రించారు. సోమవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మురుగు కాలువలపై, రోడ్ల మార్జిన్ల నందు ఆక్రమించుకుని ఎలాంటి వ్యాపారాలు చేయరాదని, ఆక్రమణల వలన తరచుమురుగు కాలువలలో పూడికతీత తీ యుటకు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగు చున్నదని కమిషనర్ తెలిపారు.

వ్యాపారస్తులు, ప్రజలు, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని లేని యెడల పురపాలక సంఘం వారు తీసుకునే చర్యలకు బాధ్యులుగుదురని కమిషనర్ హెచ్చరించారు. మునిసిపల్ అధికారులకు సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక భవితా కేంద్రంలో పదవ తరగతి చదువుతున్న వినికిడి లోపం గల పేద విద్యార్థిని కోవూరి దుర్గ తండ్రి అకాల మరణం చెందియున్నారు. వారికి నలు గురు ఆడపిల్లలు కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి కుటుంబ ఆదరణ కోసం ఫిజియో థెం పిస్ట్ ఇందిరా ప్రియదర్శిని తన వంతు సహాయంగా సోమవారం 50 కేజీల బియ్యం, 2000 రూపాయలు నగదు, పండ్లు, కూరగాయలు అందజేశారు.

మార్టూరులో 14.6శాతం వర్షపాతం నమోదు

విశాలాంధ్ర - మార్టూరు : అల్పపీడనం కారణంగా మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షం 14.6 శాతంగా నమోదయింది. సోమ వారం మధ్యాహ్నం మూడు గంటల వరకు ఆరు మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏవో కిరణ్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు కురిసిన వర్షం కారణంగా మండలంలో సాగు చేస్తున్న పంటలకు ప్రయోజనమే కానీ ఎలాంటి నష్టం వాటిల్లదని వర్షం మరింత పెరిగితే మినుము పంట సాగు చేసే రైతులు అప్రమత్తంగా ఉండవలసి ఉంటుందని ఏఓ తెలిపారు.

సంక్రాంతి పండుగలోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంక్రాంతి పండగ లోపు పూర్తిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగయ్య సచివాలయ, ఉపాధి హామీ పథకం సిబ్బందికి సూచించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం చిన్న కొత్తపల్లి, గోవాడ, సింగరకొండ పాలెం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కూలీలకు ఉపాధి హామీ పథకం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఓ గాయత్రి, ఉపాధి హామీ పథకం సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల డ్రా విజేతలు వీరే...

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మద్యం దుకాణాలు టెండర్లు ప్రక్రియ పూర్తయింది చీరాల ఎక్సైజ్ శాఖ పరిధిలో మొత్తం 24 షాపులకు టెండరుదారులు ఖరరయ్యారు.చీరాల టౌన్‌లోని ఎనిమిది షాపులు ఎగుటూరి శివకుమారి,నర్రా బాలకృష్ణ,బెల్లం నాగార్జున,పృథ్వీ పవన్ కుమార్, సూరగాని నరసింహారావు, వెంకట్రావు, యార్లగడ్డ కౌషిక్,దంతం వేంకటేశ్వర్లు దక్కించుకోగా చీరాల మండలం పరిధిలోని ఆరు షాపులు దొడ్డ శ్రీనివాసరావు,కర్పూరపు రామారావు,సూరగని కుమార్ రాజా,చిరంజీవి,నాగేంద్రుడు, వేంకట సుబ్బారావు లు దక్కించుకున్నారు.వేటపాలెం మండలంలోని ఐదు షాపులు సూరగానీ నరసింహారావు, రామ్ కిరణ్, జెట్టి చంద్ర శేఖర్, రావిపాటి హనుప్రసాద్,నర్రా బాలకృష్ణాలు దక్కించుకున్నారు.చినగంజం పరిధిలోని మూడు షాపులు నాయుడు హనుమంతరావు,రాములు,బత్తుల శ్రీనివాసరావులు దక్కించుకోగ కారంచేడు పరిధిలోని రెండు షాపులు నల్లూరి రవి,యార్లగడ్డ వేంకట పాపయ్యలు దక్కించుకున్నారు.

4 మద్యం దుకాణాలకు 59 దరఖాస్తులు

విశాలాంధ్ర-తాళ్లూరు : అందరూ ఆతృతగా ఎదురు చూస్తున్న మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ ముగిసింది. తాళ్లూరు మండలంలో నాలుగు మద్యం దుకాణాలకు 59 మంది రూ. 2 లక్షల చొప్పున నాన్ రీఫండబుల్ డీడీలు, ఫీజు చెల్లించగా అందులలో నలుగురు మంది మాత్రమే లక్ తగిలినట్లయినది. అందులో దుకాణాలు దక్కించుకున్నవారిలో కూనం సత్యనారాయణ, యర్రం రెడ్డి వెంకట రెడ్డి, పొలం రెడ్డి సుధాకర్ రెడ్డి, గనపర్తి సంజయ్ లు ఉన్నారు. అధిక సంఖ్యలో కూటమిలుగా ఏర్పడి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవటానికి టేండర్స్ వేసిన దక్కక పోవటంతో పలువురు నిరుత్సాహంలో మునిగిపోయాయి. అదే విధంగా లక్కో లాటరీ తగిలిన వారు వారికి, వారికి కూటమి సభ్యులు ఆనందానికి అవధులు లేవు.

తాళ్లూరు ఎంపీడీవోగా కల్లూరి సుందరరామయ్య

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు ఎంపీడీవోగా కల్లూరి సుందరరామయ్య (ఎఫ్.ఏ.సీ) సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేయుచున్న ఎంపీడీవో కెవై యుగకీర్తిని గుంటూరు జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగాఎంపీడీవో సుందర రామయ్య మాట్లాడుతూ... గ్రామాల్లో అభివృద్ధి జరగటంతో పాటు, అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో వుండి సత్వరసేవలు అందించాలన్నారు. పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. బాధ్యతలుచేపట్టిన ఎంపీడీవో సుందరరామయ్యను కార్యాలయ పర్యవేక్షకులు సానికొమ్ము సత్యం, పంచాయతీ కార్యదర్శులు ఐ.వి.రమణారెడ్డి, చిరంజీవి, రేణుక, కోటేశ్వర రావు, పలువురు కార్యదర్శులు, సినియర్అసిస్టెంట్ మల్లిఖార్జునరావులు దుశ్శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తం అవసరం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలను అప్రమత్తం ఉండాలని వారు సూచించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటికి రావద్దని వారు సూచించారు. పిల్లలను వర్షాలకు బయటకి పంపవద్దని సూచించారు.

లక్ష్మి సుకన్యను అరెస్టు చేయాలి

- బహుజన గిరిజన రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు

విశాలాంధ్ర - చీరాల : గంటా శేఖర్ బలవన్మరణం కేసులో లక్ష్మి సుకన్యను అరెస్టు చెయ్యాలని బహుజన గిరిజన రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు అన్నారు. ఎస్టీ కులానికి చెందిన గంటా శేఖర్ బలవన్మరణం కేసులో లక్ష్మి సుఖన్యను అరెస్టు చెయ్యాలని సోమవారం బాపట్ల ఎస్పీని కలసి గ్రీవెన్స్ సెల్‌లో బహుజన గిరిజన రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుబ్బారావు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గంటా సుబ్బారావు మాట్లాడుతూ వేటపాలెం మండలం వినాయకపురం గ్రామంలో లక్ష్మీ సుకన్య అను ఇతర కులానికి చెందిన మహిళ ఎస్టీ కులానికి చెందిన గంటా శేఖర్‌తో వివాహేతర సంబంధం పెట్టుకొని అతని బలవన్మరణానికి కారణమైందన్నారు. అక్టోబర్ మూడవ తేదీన బలిజ కులానికి చెందిన లక్ష్మీ సుకన్య ఎస్టీ ఎరుకల కులానికి చెందిన గంట శేఖరును కులం పేరుతో దూషించి రాయితో కొట్టి తన భార్య వాణిని వదిలేసి తనతోనే కాపురం చేయాలని శేఖర్‌ను బెదిరించటం వలన గంటా శేఖర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసు కున్నాడన్నారు.గంటా శేఖర్ వేటపాలెం మండలం వినాయకపురం గ్రామానికి చెందినవాడని, నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన వాణిని 16 సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకున్నాడని వారికి పిల్లలు లేరని తెలిపారు.శేఖర్ ఇంటి పక్కనే ఉండే లక్ష్మీ సుకన్య అనే మహిళ అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ హల్ చల్ చేసేదని,ఈ క్రమంలో గంటా శేఖర్ తో లక్ష్మీ సుకన్య అక్రమ సంబంధం పెట్టుకుందన్నారు. లక్ష్మీ సుకన్యకు బానిసైన శేఖర్ భార్యని పుట్టింటికి పంపించాడని,ఇటీవల వాణి తిరిగి కాపురానికి వచ్చిందని, తిరిగి రాదనుకున్న వాణి మరల కాపురానికి వచ్చేసరికి శేఖర్‌పై లక్ష్మి సుకన్య కక్ష పెంచుకుంది.ఇదే అక్కసుతో సుకన్య శేఖర్‌ను సూటి పోటి మాటలతో శేఖర్ ని తిట్టేదని,ఈ క్రమంలో అక్టోబర్ మూడో తేదీన ఉదయం 10 గంటలకు లక్ష్మి సుకన్య శేఖర్ మోటార్ సైకిల్ ను రాళ్లతో కొట్టిందని, తరువాత లక్ష్మి,శేఖర్ ను రాయితో కొట్టిందని,శేఖర్ కు తల వెనుక గాయమైందన్నారు.బహిరంగంగా సుకన్య అవమానించేసరికి ఆ కోపంతో శేఖర్ తన మోటార్ సైకిల్‌ను తగలబెట్టి శేఖర్ ఉరివేసుకొని బలవన్మరణం చెందాడన్నారు.అనంతరం నీ భర్త నేను కొట్టానని ఎవరికన్నా చెప్తే నీ ఇల్లు తగలబెడతానని హిజ్రా వాళ్లతో నిన్ను చంపేస్తానని లక్ష్మీ సుకన్య శేఖర్ భార్య వాణిని బెదిరించిందని,ఈ ఘటనకు దాసు,కోటేశ్వరరావులు ప్రత్యక్ష సాక్షులన్నారు. ఈ ఘటన క్రైమ్ నెంబర్ 234/24 సెక్షన్ 194 క్రింద వేటపాలెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యిందని, సంఘటన జరిగిన రోజే బహుజన గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినాయకపురం గ్రామంలో లక్ష్మీ సుకన్యను అరెస్టు చేయాలని ధర్నా చేపట్టామని,అప్పుడు వేటపాలెం ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు వచ్చి వాణి కుటుంబానికి న్యాయం చేస్తామని ధర్నా విరమింప చేశారన్నారు. ఈ కేసులో ఐపీసీ 306 ఎస్సీ ఎస్టీ ఆక్ట్ వేయాలని వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లును శేఖర్ భార్య బంధువులతో కలిసి దళిత నాయకులు నీలం నాగేంద్రరావు ఎస్ఐతో మాట్లాడారని,పోస్టుమార్టం రిపోర్టు రాగానే చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వర్లు దళిత నాయకులు నీలం నాగేంద్రరావు,గంటా సుబ్బారావులకు హామీ ఇచ్చారని,అక్టోబర్ 14 సోమవారం లక్ష్మీ సుకన్య రాజకీయ పలుకుబడితో కేసు మాఫీ చేసుకోవాలని పోలీసు అధికారులపై ఒత్తిడి తెస్తుందని తెలిసి జిల్లా ఎస్పీ కి గ్రీవెన్స్ సెల్లో ఫిర్యాదు చేశామని అన్నారు.బాపట్ల ఎస్పీ చీరాల డిఎస్పీని ఈ కేసు విచారణ అధికారిగా నియమించారని అధికారులు చిత్తశుద్ధితో విచారణ చేసి శేఖర్ కేసులో లక్ష్మి సుకన్యను అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేశారు.

అక్రమ విద్యుత్ కనెక్షన్లపై అధికారుల తనిఖీ

మున్సిపల్ టాక్స్ రద్దు చేసినప్పటికీ విద్యుత్ సౌకర్యం కొనసాగిస్తున్న అధికారులపై విచారణ

విశాలాంధ్ర - చీరాల : చీరాల పట్టణంలోని మున్సిపల్ రోడ్డు మార్గం ఆక్రమించి అక్రమ పద్ధతులలో విద్యుత్ సౌకర్యం పొందిన రెండు సర్వీసులను తక్షణమే తొలగించి మంజూరు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు నాయుడు నాగార్జున రెడ్డి దాఖలు చేసిన ఫిర్యాదు విషయమై జిల్లా విద్యుత్ శాఖ అధికారులు సోమవారం సాయంత్రం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. 2021 వ సంవత్సరంలో చీరాల పట్టణంలో పులి ప్యాలెస్ పేరుతో నిర్మించిన అక్రమ భవన నిర్మాణం విషయమై రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం డబ్ల్యు పి 5525/2021 కేసు విచారణలో భాగంగా అక్రమ నిర్మాణాలకు విద్యుత్ సౌకర్యం చట్ట వ్యతిరేక చర్యగా పేర్కొంటూ రాష్ట్ర విద్యుత్ బోర్డు చైర్మన్ ను మందలించినప్పటికీ, ట్రస్ట్ ఆధ్వర్యంలోనీ చీరాల టౌన్ హాల్ భూమిని కొనుగోలు చేశామంటూ మున్సిపల్ రోడ్డు మార్జిన్ ఆక్రమించి నిర్మించిన కమర్షియల్ షాపులకు మున్సిపల్,విద్యుత్ శాఖ అధికారులు భూకబ్జాదారులతో కుమ్మక్కయి ప్రజా ప్రయోజనాలను తుంగలో తొక్కి అవినీతికి పాల్పడి తప్పుడు పద్ధతిలో ఇచ్చిన విద్యుత్ సౌకర్యాలను తక్షణమే తొలగించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నాగార్జున రెడ్డి జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు పై సోమవారం సాయంత్రం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు విచారణ జరిపారు.న్యాయస్థానం ఉత్తర్వులను కాదని భూకబ్జాదారులకు సహకరించడం వెనుక మున్సిపల్ విద్యుత్ శాఖ అధికారులు భారీ స్థాయిలో అవినీతికి పాల్పడి సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన భూములను భూకబ్జాదారులకు దారాదత్తం చేయడం ప్రభుత్వ యంత్రాంగం తమ అధికార విధులను దుర్వినియోగం చేయడమేనని ఫిర్యాదు నాగార్జున రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ,విద్యుత్తు శాఖ అధికారులు కోర్టు కేసుల ముసుగులో భూకబ్జాదారులతో లోపాయికారిగా ఒప్పందాలు చేసుకొని ప్రజా ప్రయోజనాలు దెబ్బతీస్తున్నారని నాగార్జున రెడ్డి ఆరోపించారు.

విచారణ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఆంజనేయులు,స్థానిక విద్యుత్ అధికారులు, ఫిర్యాదు ఎం నాగార్జున రెడ్డి, చీరాల అభివృద్ధి సాధన సమితి ప్రతినిధులు శీలం రవికుమార్,వల్లపు బాల అంకమ్మ రావులు పాల్గొన్నారు.

కొండపిలో 78.8 మి.మీ వర్షపాతం నమోదు

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని వివిధ గ్రామాల్లో కురిసిన వర్షపాతం సోమవారం సాయంత్రానికి 78.8 మిల్లీమీటర్లు ఒక నమోదైనట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ తెలిపారు. ప్రస్తుతం మండలంలో 86 హెక్టార్లు మిరప, 4053 హెక్టారుల్లో కంది పంట ఉన్నట్లు తెలిపారు. పంటలకు ఏ విధమైన నష్టం లేదన్నారు. కురిసిన వర్షం వలన పొగనారు మడులు సాగు చేసుకున్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజులు వర్షాలు ఉండడంతో నారు పీకుళ్ళు ఆగిపోతాయని పొగనారు తిరిగిపోతుందని ఆవేదన చెందుతున్నారు.

'పల్లె పండుగ'ప్రారంభం

విశాలాంధ్ర - మార్టూరు : రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజుపాలెం, ఇసుక దర్శి, దేగర మూడి గ్రామాలలో అధికారులు సోమవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ 14వ తేదీ నుండి 19 వరకు నిర్వహించనున్న పల్లె పండుగ కార్యక్రమంలో మండలంలో అన్ని గ్రామాల్లో పని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డి రామాంజనేయులు మూడు గ్రామాలకు చెందిన సచివాలయాల సిబ్బంది , నాయకులు పాల్గొన్నారు.

చీరాల ఏరియా ఆసుపత్రికి స్ట్రేచర్ బహుకరణ

విశాలాంధ్ర - చీరాల : చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బంది పడకుండా తమ వంతు సహకారంగాచీరాల మండలం ఈపూరుపాలేనికి చెందిన మునగాల మైమిత, నారాయణ దంపతులు స్టీలు స్ట్రెచర్ ను బహూకరించారు.ఈ సందర్భంగా హస్పటల్ సూపర్నెంట్ సుభాషిణీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం స్ట్రేచర్‌ను బహుకరించిన దంపతులను అభినందించారు.ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు హాస్పటల్ అభివృద్ధికి సహకరించి మరి కొందరికి ఆదర్శప్రాయంగా నిలచారని కొనియాడారు.

సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పల్లె పండగలో భాగంగా మండలంలో రెండు కోట్ల రూ.25 లక్షల సిమెంట్ రోడ్లకు సోమవారం ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరీ ఎరీక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. సోమవారం ఉదయం మండల కేంద్రమైన దోర్నాలోని రూ. 50 లక్షల సీసీరోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ మండలంలో పది గ్రామ పంచాయతీలలో మూడు పాయింట్ 38 కిలోమీటర్ల, సిమెంట్ రోడ్లకు, 2.25 కోట్ల నిధులతో సిమోర్ ట్రేడ్ల నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చిన, ఎరిక్షన్ బాబు సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రజలతోనే శంకుస్థాపన గత నెల దోర్నాల పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎరిక్షన్ బాబు కి పెద్ద మసీదు వీధి అలాగే కొన్ని వీధుల వారు మంత్రి దృష్టికి రోడ్ల సమస్యను తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి రెండు నెలలలోనే రోడ్డు వేపిస్తామని హామీ ఇచ్చారు. హామీ మేరకు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం ఎరిక్షన్ బాబు స్వయంగా ప్రజలతోనే కొబ్బరి కాయ కొట్టించి 50లక్షల రూపాయలతో నిర్మించనున్న ఆయా నూతన రోడ్లకు శంకుస్థాపన చేయించారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా దోర్నాల పట్టణంలో యర్రగొండ పాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు,50 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఐదు నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని పెద్ద మసీదు వీధి, సప్తగిరి హెూటల్ వద్ద లహరి హెూటల్ వద్ద, గిరిజన స్టోర్ బజారు, కొత్త మసీదు వద్ద నూతన రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ యేరువ మల్లికార్జున రెడ్డి, టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు షేక్ మాబ్, షేక్ మంజూరు భాష, షేక్ నజీర్ భాషా, షేక్ ఇస్మాయిల్, పటన్.ఖన్, చెన్నా రెడ్డి,నాయకులు వల్లభనేని కాశయ్య, రఫీ, మౌలాలి, అధికారులు పంచాయత్‌రాజ్ ఇన్‌ఛార్జిలదే. ఈ సుబ్బారెడ్డి, ఎంపీడీవో నాజర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి ఆసుపత్రికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. సోమవారం హనుమంతుని పాడు మండల పరిధిలోనే ఉన్న నారయ్యపల్లికి చెందిన బుర్రి గురవయ్య తన సొంత నిధులతో లక్ష రూపాయలు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కలసి వారికి నగదు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,దేవిరెడ్డి రాజా రామిరెడ్డి మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలను అప్రమత్తం ఉండాలని వారు సూచించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటికి రావద్దని వారు సూచించారు. చెరువుల్లో,కుంటల్లో నీరు చేరే అవకాశం ఉందని,పిల్లలు సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా పిల్లలను బయటికి పంపవద్దని తల్లిదండ్రులకు సూచించారు.

సీఎం చంద్రబాబును కలిసిన సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర టిఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి. సోమవారం వరద బాధితుల సహాయార్థుల భాగంగా తాడేపల్లి వెళ్లిన నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరీ ఎరీక్షన్ బాబు ఆధ్వర్యంలో చెక్కులు అందచేసారు. ఈ సందర్భంగా దోర్నాల మండల టీడీపీ నాయకుడు బట్టు సుధాకర్ రెడ్డి, దోర్నాల మండల కన్వీనర్, ఏరువా మల్లికార్జున రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బట్టు సుధాకర్ రెడ్డిని అభినందించారు.

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్‌శర్మ

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి నూతన ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా ఓరుగంటి ప్రభాకర్ శర్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గత మూడు ఏళ్లగా పెద్దారవీడులో ఈవోగా బాధ్యతలు నిర్వర్తించి సాధారణ బదిలీల్లో భాగంగా పీసీపల్లికి వచ్చారు. అనంతరం ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. నీటి సమస్యలు పారిశుద్ధ్యం తదితర అంశాలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అనంతరం నూతన ఎంపీడీవోను మండల పరిషత్ అధికారులు, సిబ్బంది సన్మానించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీవో

పీసీపల్లి మండలం నూతన ఇంచార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఓరుగంటి ప్రభాకర్ శర్మ కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎంపీడీవోకు సూచించారు.

పేకాటరాయుళ్ళు అరెస్ట్

విశాలాంధ్ర-మర్రిపూడి : మరిపూడి మండలం గుండ్ల సముద్రం గ్రామంలో పేకాట ఆడుతున్న శిబిరం మీద ఎస్ఐ రమేష్ బాబు శనివారం దాడులు నిర్వహించి జూదరుల నుండి రూ. 6,910 నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట శిబిరం వద్ద పట్టుబడిన ఏడుగురు సోదరులను కోర్టుకు హాజరు పర్సనల్ ఉన్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎక్కడ పేకాట ఆడిన దాడులు నిర్వహించి అరెస్టు చేసి కోర్టుకు పెడతామని పేకాటరాయుళ్లను ఆయన హెచ్చరించారు.

వర్షంతో రైతుల్లో ఆనందం

విశాలాంధ్ర-మర్రిపూడి : మండలంలో వివిధ గ్రామాల్లో సోమవారం కురిసిన వర్షంతో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. 10.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. వర్షం వలన పొగాకు మిరప పంటలు సాగు చేస్తున్న రైతులకు లభించింది బురద నాట్లు వేసుకుంటున్నారు. ఈ వర్షంతో నాట్లు ఊపుందుకుంటాయని రైతులు తెలిపారు.

పునరావాస శిబిరాలను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-టంగుటూరు : భారీ వర్షాల కారణంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇల్లకే పరిమితమయ్యారు. భారీ వర్షాలకు ఎటువంటి ప్రాణ ఆస్తి పంట నష్టం వాటిల్లకుండా జిల్లా అధికార యంత్రాంగం మరియు మండల యంత్రాంగం అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి, ముంపుకు గురయ్యే కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రణాళిక బద్ధంగా లేని డ్రైనేజీ వలన వర్షపు నీరు పలు కాలనీలను చుట్టుముట్టింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికార యంత్రాంగం ఎటువంటి నష్టం వాటిల్లకుండా నివారణ చర్యల కోసం అప్రమత్తమయ్యారు. ఆలకూరపాడు పంట పొలాల్లో వర్షపు నీరు చేరడంతో పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఇదే వర్షపాతం మరో రెండు రోజులు కొనసాగితే వాగులు చట్టాలు ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేశారు. వాగులు కాలువలు చట్టాలు దాటే చోట ప్రజలకు ఎలాంటి ఇబ్బందులను తలెత్తకుండా ఆ ప్రదేశాలలో కొన్ని సహాయక బృందాలను ఏర్పాటు చేశామని టంగుటూరు ఎంపిడిఓ దేవసేన తెలియజేశారు. ఆలకూరపాడు పంచాయతీ పరిధిలోని 35 ఎస్టీ కుటుంబాలను టంగుటూరు తహసీల్దార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పునరావాస కేంద్రానికి తరలించారు. మండల పరిధిలోని కేసు పాలెంలో మరో 10 కుటుంబాలను సమీపంలో ఉన్న పాకల గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కొనసాగనున్న నేపథ్యంలో ప్రజలు ఎవరు బయటకు రావద్దని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని ఇబ్బందికరమైన పరిస్థితి టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని టంగుటూరు తహశీల్దార్ ఆంజనేయులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆలకూరపాడులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

భారీ వర్షాల నేపథ్యంలో పునరావాస శిబిరాలలో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా మండల అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని ఆలకూరపాడు జిల్లా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావస శిబిరాన్ని ఆమె సందర్శించారు. గిరిజన కుటుంబాలకు చెందిన 35 మందికి అక్కడ ఆశ్రయం కల్పిస్తున్నట్లు తహసీల్దార్ ఆంజనేయులు కలెక్టర్కు వివరించారు. వారిలో 13 మంది పిల్లలు కూడా ఉన్నారని ఆమెకు చెప్పడంతో బాధితులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారికి అందిస్తున్న భోజనాన్ని ఆమె పరిశీలించి స్వయంగా పిల్లలకు వడ్డించారు. భోజన వసతులు మాత్రమే కాకుండా ఆలపురుపాడు పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు మరియు విద్యుత్ అంతరాయం కలగకుండా జనరేటర్ ను కూడా ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తహశీల్దార్ వివరించారు. ఆలకూరపాడు స్థానికులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే లక్ష్మీ ప్రసన్న టంగుటూరు ఎంపీడీవో దేవసేన కుమారి టంగుటూరు తహసిల్దార్ ఆంజనేయులు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనాథ్ ఆర్ ఐ వి ఆర్ ఓ లు మరియు ఆలకూరపాడు స్థానికులు ఆలం రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకా వెంకటేశ్వర్ రెడ్డి బడుగు వేణు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-తాళ్లూరు : పల్లెల్లో మౌళిక వసతులు కల్పన ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీవో కల్లూరి సుంద రరామయ్య అన్నారు. రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ- ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొద్దికూరపాడు, వెలుగు వారిపాలెం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మాగాంధీజాతీయ ఉపాధిహామీ పథకం కింద మండలంలోని 16 పంచాయతీలందు 58 పనులకు 3కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయన్నారు. ఆ పనులు పంచాయతీరాజ్ పర్యవేక్షణలో జరుగుతాయ న్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఏ గ్రామంలో కూడా అభివృద్ధి పనులు చేపట్టిన పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకిరాగానే గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీక కాలువలులకు అధిక ప్రాధాన్యత నిచ్చిందన్నారు. దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తాళ్లూరు మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు విడుదల చేయించారన్నారు. అభివృద్ధి జరగాలంటే సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. బొద్దికూరపాడు, వెలుగువారిపాలెం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజలు చేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ లు మందాశ్యాంసన్, ఎం కోటేశ్వరమ్మ, ఎంపీటీసీ బాలకోట య్య,ఈసీ ప్రసాద్, టీడీపీ నాయకులు శాగంకొండారెడ్డి,మానం రమేష్ బాబు,మేడగం వెంకటేశ్వరరెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి, సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మయ్య, గోవింద రెడ్డి, వీ రనాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ కాలనీలకు స్మశాన భూములు గుర్తించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : స్మశాన భూములు లేని ఎస్సీ, ఎస్టీ కాలనీలను గుర్తించాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలపై వినతి పత్రాలను అందించారు. తన పరిధిలోని సమస్యలను వాటికి కలెక్టర్ అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. సమాజంలో అన్నింటిలోనూ వెనుకబడిన ఎస్సీ, ఎస్టీలను గుర్తించి వారి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు తెలిపారు. గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రతి అర్జీకి పరిష్కార మార్గం చూపి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పీజీఆర్ఎస్‌పై అధిక ప్రాధాన్యత చూపాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. నేటికీ ఆధార్‌కార్డు లేని ఎస్టీలను గుర్తించి తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేగం షార్ట్ ఫిల్మ్ సీడీని ఆవిష్కరణ

విశాలాంధ్ర - బల్లికురవ : సంతమాగులూరు మండలం అడ్డరోడ్డులోని మంత్రి అతిథి గృహంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులు మీదగా సోమవారం వేగం షార్ట్ ఫిల్మ్ షిడిని ఆవిష్కరించారు. బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామానికి చెందిన దమ్ము ఏడుకొండలు కథ నిర్మాతగా,వి వెంకట్ దర్శకత్వంలో యువ హీరో,హీరోయిన్లు హరీష్ చంద్ర,సుష్మ పవార్,జబర్దస్త్ ఫేమ్ అప్పారావు, షేకింగ్ శేషులతో నిర్మించిన వేగం షార్ట్ ఫిల్మ్ సినిమా సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువకులు అన్ని రంగాలలో రాణించాలని ఈ షార్ట్ ఫిల్మ్ మంచి గుర్తింపు రావాలని పెద్ద విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానరు. ఇలాంటి చిత్రాలు మరెన్నో తీయాలని అందరికి అల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుర్రాల శ్రీనివాసరావు,దమ్ము ఆంజనేయులు,దమ్ము అంజయ్య, మనికె రామారావు,కెమెరామెన్ కొత్తూరు నాగరాజు,శివ పాల్గొన్నారు.

నేడు రేపల్లెలో టీడీపీ విస్తృతస్థాయి సమావేశం

- హాజరుకానున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్లు స్టాంపులు శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం 3 గంటలకు రేపల్లె నియోజకవర్గం టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం మేనేజర్ జీవీ నాగేశ్వరావు తెలిపారు. ఈ సమావేశం పట్టణంలోని ఎంసీఏ హాల్ నందు జరుగుతుందని, మండల పార్టీ కార్యవర్గం, నియోజవర్గ అన్ని స్థాయి నాయకులు, జిల్లా,రాష్ట్ర స్థాయి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్‌లు, వార్డు పార్టీ సభ్యులు తప్పక హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మత్స్యకారులు వేటకు వెళ్లరాదు

- తహశీల్దార్ గోపికృష్ణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ సందర్భంగా చీరాల తహశీల్దార్ కె గోపి కృష్ణ మాట్లాడుతూ బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సముద్రంలో అలజడిగా ఉంటుందని మత్స్యకారులు చేపల వేట కోసం సముద్రం లోకి వెడితే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉండటం వలన మత్స్యకారులు ఎవరైనా చేపల వేటకు సముద్రం లోకి వెళ్లారాదని అన్నారు. అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాగా సముద్ర తీర ప్రాంతమైన వాడ రేవు గ్రామంలో, చీరాల రూరల్ గ్రామాల వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు మహర్దశ

- రూ. 8 కోట్లతో అన్నివసతులతో అధునాతన కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి
- నెరవేరనున్న తీర ప్రాంత విద్యార్థుల చిరకాల వాంఛ

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నూతనంగా గతరెండు సంవత్సరాలుగా నిర్మిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. యూజీసీ మంజూరు చేసిన 8 కోట్ల రూపాయలు నిధులతో రెండు సంవత్సరాల క్రితం రాజ్యసభసభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ సుబ్బారావు, శంకుస్థాపన చేశారు. ఈ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతూ వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులు కళాశాలలో చేరేందుకు వీలుగా అన్ని హంగులతో భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి తీర ప్రాంత విద్యార్థులకు ఈ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు అన్ని వసతులతో త్వరలో ప్రారంభం కానున్నది .ఇందుకు అనుగుణంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రేపల్లె పరిసర ప్రాంత టెక్నికల్ కోర్సులు చదువుకునే విద్యార్థులకు దూరప్రాంతాలకు వెళ్లకుండా విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ నూతన భవనాన్ని అందంగా తీర్చి దిద్దుతున్నారు. తీర ప్రాంత పాలిటెక్నిక్ కోర్సులు చదువుకునే విద్యార్థులకు చిరకాల కోరిక నెరవేరనున్నది. దీంతో ఎంతో కాలంగా. చాలీచాలనిఇరుకుగదులలోచదువుకుంటున్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు నూతన భవనం ప్రారంభం అయితే విద్యార్థులకు విద్యను అభ్యసించేందుకు అనుకూలంగా ఉంటుందని విద్యార్థులు చెబుతున్నారు. త్వరలో పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనాలు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కళాశాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, కలెక్టర్ జే వెంకట మురళి, చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనుందని తెలుగుదేశం నాయకులు వెల్లడిస్తున్నారు.

వైసీపీ కార్యకర్తలపై దాడులను అరికట్టాలి

- వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున
- ఎస్పీ తుషార్ డూడీకి వినతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైసీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని మాజీ మంత్రి వైసీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి డిమాండ్,వేమూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు,రేపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈవూరి గణేష్ జిల్లా ఎస్పీ తుషార్ డూడికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. రేపల్లె, చీరాల, వేమూరు, అద్దంకి, మార్టూరు, నియోజకవర్గాలలో జరిగిన హత్యలు దాడులు పై బాధితులకు తగిన విధంగా న్యాయం చేయాలని అదేవిధంగా దాడులకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున జిల్లా ఎస్పీని కోరారు. జిల్లాలో వైసీపీ కార్యకర్తలపై రోజు రోజుకు టీడీపీ నాయకులు దాడులు చేస్తున్నారని ఎస్పీకి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గతంలో నియోజకవర్గాలలో జరిగిన దాడులు సంబంధించిన సంఘటనలను పునఃపరిశీలించి తగిన విధంగా బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాపట్ల నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి కోనా రఘుపతి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై ఎలాంటి అభియోగాలు లేకుండా టిడిపి కూటమి శ్రేణులు కేసులు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు. టిడిపి కూటమి శ్రేణులు నిరంతరం పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ దాడులకు పాల్పడుతున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిరగ బడగల శక్తి సామర్థ్యాలు ఉన్నాయని హెచ్చరించారు. ఎలాంటి ఉద్యమాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రతి కార్యకర్తలకు అండగా నిలబడే రోజు వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, వడ్డీముక్కల దేవిడ్, జోగి రాజా, తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె మున్సిపల్ మాజీ చైర్మన్ మునగాల సతీమణి మహాలక్ష్మి మృతి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మునగాల వెంకట సుబ్బారావు సతీమణి మహాలక్ష్మి ఆదివారం రాత్రి వారి స్వగృహంలో స్వర్గస్థులయ్యారు. రేపల్లె చేనేత సొసైటీ మాజీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు. రేపల్లె పాత తాలూకా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య ప్రధాన కార్యదర్శి రాచ బత్తుని శ్రీనివాసరావు, పద్మశాలియ బహూత్తమ సంఘం అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట కాళేశ్వరరావు, కోశాధికారి జేఎస్ నాగరాజు, పద్మశాలి బహూత్తమ సంఘం మాజీ అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు, అడిగోపుల చాముండేశ్వర్రప్రసాద్,శ్యామసుందర్రావు ఇసుకపల్లి చేనేత సొసైటీ మేనేజర్ శోభన్ బాబు, పలువురు పద్మశాలియ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

గ్రామాలభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి: మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో సైతం మౌలిక వసతులే కల్పన ద్వేయంగా గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని దృఢ సంకల్పంతో సీఎం నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. సోమవారం సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలోని పల్లెపండుగ పంచాయతీల వారోత్సవాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 40 లక్షలతో నూతనంగా నిర్మించేందుకు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక సమస్యపై అధికారులతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రూ.4,500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టిందన్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని బావాజీపాలెం, ఆమదాలపల్లి గ్రామాల్లో నిర్వహించిన "పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అయన హాజరై ఆయా గ్రామాల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దానిలో భాగంగా గ్రామాల అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ఈ పల్లె పండుగ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఆర్డీవో ఎన్. రామలక్ష్మి, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ, తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, మోపిదేవి హరనాథ్ బాబు, కుమారస్వామి, ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, జనసేన నాయకులు మత్తి భాస్కరరావు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, తహసీల్దార్ షాకీర్ పాషా, సర్పంచ్ నజీర్ అహ్మద్, టీడీపీ యువ నాయకులు గాలి రాజు, టీడీపీ గ్రామ నాయకులు జిలానీ, మీరా, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.